జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం

గురువారం | 2 | జులై | 2026 ◆ పేజీలు : 6

## జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంత్రి తుమ్మల ప్రత్యేక పూజలు



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి:** మండల పరిధిలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం నాడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం దేవస్థానం నందు జీర్ణోదరణ, ధ్వజ ప్రతిష్ఠ సహిత మహా కుంభాభిషేకం కార్యక్రమములో

మిగతా 2 లో...



# ఏమి కొనేటట్టు లేదు...
2 లో..
# ఏమి తినేటట్టు లేదు...

**ఇష్టానికి ధరలు పెంచి దోచుకుంటున్న వ్యాపారులు**

**నిత్యావసర సరళ నియంత్రణ స్థిరీకరణ ఎక్కడ?**

**మౌనంగా రోదిస్తున్న సామాన్య తరగతి ప్రజలు**

ఏమి కొనేటట్టు లేదు... ఏమి తినేటట్టు లేదు... బచ్చులో... లచ్చన్న... అంటూ సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం వాపోతున్న పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా నిత్యవసర వస్తువుల ధరలు సైతం అనూహ్యంగా పెరిగిపోతున్న నేపథ్యంలో జనం విలవిల్లాడేలా చేస్తుంది. బహిరంగ మార్కెట్లో వ్యాపారులు విచ్చలవిడిగా దోచుకుంటున్న పట్టించుకున్న నాధుడే లేకపోయాడు.

● నేలకొండపల్లి, ప్రజాజ్యోతి

## విపత్తులను ఎదుర్కోవడానికి ముందస్తు ప్రణాళిక చేయాలి



**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**విపత్తుల సన్నద్ధతపై ఎన్డీఆర్ఎఫ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** విపత్తులను ఎదుర్కోవడానికి ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విపత్తుల నిర్వహణ, ముందస్తు సన్నద్ధత చర్యలపై ఎన్డీఆర్ఎఫ్ (జాతీయ విపత్తు స్పందన దళం) అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాలు,వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేందుకు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జిల్లాలో ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన సహాయక చర్యలకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో రక్షణ చర్యలు, సహాయక బృందాల మోహరింపు, పడవలు, లైఫ్ జాకెట్లు, అత్యవసర సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినా తక్షణమే

మిగతా 2 లో...

## అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో ఉండాలి

- **అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర రెడ్డి**
- **బూత్ లెవల్ అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విధులు నిర్వహించాలి**
- **స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన అదనపు సిఇఓ**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** అర్హులైన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర రెడ్డి తెలిపారు.జిల్లాలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను అదనపు సీఈవో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. ఈ. శ్రీజ తో కలిసి క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. బుధవారం కూసుమంచి మండలం జుజ్జుల్ రావుపేట,కొనిజర్ల మండలం తనికెళ్ళ

మిగతా 2 లో...

## కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం అదనపు సీఈవో వాసం వెంకటేశ్వర రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) గోడౌన్ ను బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం అదనపు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వాసం వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి తనిఖీ చేశారు. గోడౌన్‌లో భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎం,వీవీప్యాట్ యంత్రాలు భద్రపరిచిన గదుల సీల్స్‌ను పరిశీలించారు.గోడౌన్ భద్రతకు సంబంధించిన నమోదు పుస్తకాన్ని (సెక్యూరిటీ రిజిస్టర్) తనిఖీ చేసి, విధి నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు .గోడౌన్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, 24 గంటల పాటు నిఘా వ్యవస్థ సమర్థంగా పనిచేసేలా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. అగ్నిప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసిన ఫైర్ అలారం వ్యవస్థ, అగ్నిమాపక యంత్రాల పనితీరు

మిగతా 2 లో...

## అర్హులైన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో ఉండాలి



(మొదటి పేజీ తరువాయి...)

వైరా మండలం కేజీ సిరిపురం గ్రామాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ సరళిని అదనపు సిఇఓ పరిశీలించారు.ఈ సందర్భంగా పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అదనపు సీఈవో,బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), సూపర్వైజర్ల పనితీరును పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల సేకరణ,ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ,ధ్రువీకరణ ప్రక్రియ,అవసరమైన పత్రాల పరిశీలన తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, దోషరహితంగా రూపొందించడమే లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి అర్హుడైన ఓటరును జాబితాలో నమోదు చేయడంతో పాటు,మరణించినవారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, డూప్లికేట్ నమోదులను నిబంధనల ప్రకారం తొలగించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి,ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని, ఫారాల నింపడంలో సహకరించాలని అదనపు సిఇఓ అన్నారు.బీఎల్‌వోలు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడంలో ఎస్ఐఆర్ కీలకమని, ఈ ప్రక్రియను సమయపాలనతో పూర్తి చేయాలని అన్నారు.అదనపు సిఇఓ తనిఖీ సందర్భంగా మండల తహశీల్దార్లు, బిఎల్ఓ లు, అధికారులు,తదితరులు ఉన్నారు.

## కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం అదనపు సీఈవో వాసం వెంకటేశ్వర రెడ్డి




(మొదటి పేజీ తరువాయి...)

వాటి నిర్వహణ పరిస్థితిని పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ కెమెరాల పనితీరును నిరంతరం పరిశీలిస్తూ, భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సెక్యూరిటీ గార్డులు, ఎన్నికల శాఖ అధికారులకు తెలిపారు. ఈ తనిఖీలో ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఏవో కె.శ్రీనివాసరావు, ఎన్నికల విభాగ డిటి అన్సారీ, అధికారులు, తదితరులు వున్నారు.

## విపత్తులను ఎదుర్కోవడానికి ముందస్తు ప్రణాళిక చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

స్పందించేలా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, జిల్లా యంత్రాంగం,పోలీసు, అగ్నిమాపక, వైద్య, రెవెన్యూ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గత వరదల అనుభవంతో అధికారులు పకడ్బందీ కార్యాచరణ చేయాలని కలెక్టర్ అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ కు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, కలెక్టరేట్ ఓఎస్డీ వెంకటేశ్వర్లు, స్టేషన్ ఫైర్ అధికారి రామిరెడ్డి, ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ బిటన్ సింగ్,కానిస్టేబుల్స్ సందీప్ రెడ్డి,ఆంజనేయులు నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఏమి కొనేటట్టు లేదు....

# ఏమి తినేటట్టు లేదు...


**ఇష్టానికి ధరలు పెంచి దోచుకుంటున్న వ్యాపారులు**

**నిత్యావసర సరళ నియంత్రణ స్థిరీకరణ ఎక్కడ?**

**మౌనంగా రోదిస్తున్న సామాన్య తరగతి ప్రజలు**

**ఏమి కొనేటట్టు లేదు... ఏమి తినేటట్టు లేదు... బచ్చులో... లచ్చన్న... అంటూ సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం వాపోతున్న పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా నిత్యవసర వస్తువుల ధరలు సైతం అనూహ్యంగా పెరిగిపోతున్న నేపథ్యంలో జనం విలవిల్లాడేలా చేస్తుంది. బహిరంగ మార్కెట్లో వ్యాపారులు విచ్చలవిడిగా దోచుకుంటున్న పట్టించుకున్న నాధుడే లేకపోయాడు.**

● నేలకొండపల్లి, ప్రజాజ్యోతి



వ్యాపారి చెప్పిందే క్వాలిటీ చెప్పిందే ధర,ముఖ్యంగా బియ్యం మొదలుకొని పప్పుల వరకు పామాయిల్ మొదలుకొని వేరుశెనగ, నువ్వుల నూనెల వరకు మార్కెట్లో ఏ క్షణానికి ఏ ధర ఉ టుందో ఎవరికీ అంతుపట్టని పరిస్థితి. పప్పుల విషయానికి వస్తే = గ్రేడ్ ధర వ్యాపారుల ఇష్టానికి నిర్ణయం అయిపోతాయి. తూనికలు, కొలతలు మోసాలకు అనివార్యంగా బలపుతున్న ప్రజానీకం పప్పు దినుసుల క్వాలిటీ విషయంలో కూడా తీవ్రంగా మోసపోతున్నారు. = క్వాలిటీ చెక్ చేయాల్సిన ఒక శాఖ ఎక్కడ పనిచేస్తుందో లేదో కూడా ఎవరికీ తెలియని పరిస్థితి. కిలో కందిపప్పు నంబర్ వన్ రకం అని = చెప్పి రూ.140కి ఒక దుకాణం యజమాని వద్ద తీసుకుంటే అదే నెంబర్ వన్ పేరు చెప్పి మరో దుకాణ యజమాని అదే కిలో కందిపప్పు రూ.120కి విక్రయిస్తున్న పరిస్థితి. ఇందులో నెంబర్ వన్ ఏదో అర్థం కాక కొనుగోలు దారులు అశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. బియ్యం ధరలైతే అంతు పట్టలేని పరిస్థితి. 25 కిలోల బియ్యం బస్తా ధర రూ. 1150 నుంచి మొదలుకొని రూ.1600 వరకు క్వాలిటీ బ్రాండ్ పేర్లు చెప్పి వ్యాపారులు దోచుకుంటున్నారు.

ఆయిల్ ప్యాకెట్ల వ్యాపారం అయితే మరీ దారుణం ప్యాకెట్ పై ఆర్ఎంపీ ధర రూ.175, రూ.185, రూ.195 ఇలా ముద్రించి ఉంటే సదరు నూనె ప్యాకెట్ రూ.155, రూ.165. రూ.175 చొప్పున విక్రయాలు కొనసాగి స్తున్నారు. ఆది కూడా 900 ఏంఎల్ ఉన్న ప్యాకెట్లు మాత్రమే, పామాయిల్ ధర సైతం వేరుశనగ, నువ్వుల నూనె, రిఫైన్డ్ అయిల్ ధరలతో పోటీపడుతున్న పరిస్థితి.

అధికార యంత్రాంగం ధరల నియంత్రణ జోలికి పోకపోవడం ప్రభుత్వం ధరల స్థిరీకరణ ఊసేత్తకపోవడం వల్ల వ్యాపారులు తమ ఇష్టానికి దోచుకుంటున్నారు. రోజుకు రూ. లక్షల మొత్తంలో విక్రయాలు సాగించే దుకాణాదారులు కొనుగోళ్లకు బిల్లులు ఇచ్చే పరిస్థితి లేనేలేదు. కొన్ని దుకాణాదారులు జవాబు దారితనం లేకుండా ప్రింట్ అయిన మరునాటికి చెరిగిపోయేలా ముద్రించబడే బిల్లులు ఇస్తారు అంటే ఆ వ్యాపారుల అసలైన టర్నోవర్ తెలుసుకోవడం గగనమే.

జీఎస్టీ శాఖ కూడా అవేమి పట్టించుకున్న దాఖలాలు లేనేలేవు. ఈ పరిణామాలన్నీ సామాన్య, మధ్యతరగతి జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందన చెప్పక తప్పదు, ఇప్పటికైనా అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిస్థితులపై అధ్యయనం చేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సామాన్య తిరగతి ప్రజలు కోరుతున్నారు.

## జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంత్రి తుమ్మల ప్రత్యేక పూజలు

(మొదటి పేజీ తరువాయి...)

భాగంగా ఈరోజు ఉదయం 07-00 ని"లకు ప్రాత:కాల పూజలు, అనుష్టానములు, హోమములు అనంతరం నూతన ధ్వజములకు బింబశుద్ధి మరియు అధివాసములు నిర్వహించడం జరిగినది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ స్వామివారిని దర్శించుకున్నారు. వారిని ఆలయ కార్య నిర్వహణ అధికారి మరియు అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆహ్వానం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శేష వస్త్రములతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయ దేవ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, వకుళ మాత స్టేడియం నిర్మాణదాత తుళ్లూరు కోటేశ్వరరావు నిర్మలా కుమారి దంపతులు , గ్రామస్తులు భక్తులు. ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిహెచ్ఆర్సి ఖమ్మం జిల్లా మీడియా చైర్మన్‌గా అంతోటి శ్రీనివాస్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** బిహెచ్ఆర్సి ఖమ్మం జిల్లా నూతన మీడియా చైర్మన్‌గా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ అంతోటి శ్రీనివాస్ పదవీ బాధ్యతలు స్వీకరించారు.ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో మరియు ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులైన శ్రీనివాస్ బుధవారం బిహెచ్ఆర్సి రాష్ట్ర చైర్మన్ బి.రవీందర్, జిల్లా చైర్మన్ డి.శివయ్యల ఆధ్వర్యంలో ఈ బాధ్యతల స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ బి.రవీందర్ మాట్లాడుతూ,సమాజంలో మానవ హక్కుల ఉల్లంఘనలను అరికట్టడంలో మీడియా పాత్ర కీలకమన్నారు.అంతోటి శ్రీనివాస్ లాంటి నిబద్ధత గల జర్నలిస్టు రాకతో జిల్లాలో సంస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అణగారిన వర్గాల హక్కులకు భంగం వాటిల్లినప్పుడు, బాధితులకు అండగా నిలవడంలో బిహెచ్ఆర్సి ఎల్లప్పుడూ ముందుంటుందని రవీందర్ పేర్కొన్నారు.జిల్లా చైర్మన్ డి. శివయ్య మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో మానవ హక్కుల పరిరక్షణ కోసం కమిటీ నిరంతరం శ్రమిస్తోందని తెలిపారు.శ్రీనివాస్‌కు ఉన్న ప్రజాదరణ, సామాజిక అవగాహన బాధితుల గొంతుకను అధికారులకు వినిపించడంలో వంతెనలా ఉపయోగపడతాయన్నారు.రాష్ట్ర కమిటీ ఆశయాల మేరకు జిల్లాలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా సమిష్టిగా ముందుకు సాగుతామని శివయ్య స్పష్టం చేశారు.నూతన మీడియా చైర్మన్ అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.జర్నలిస్టుగా ఇప్పటి వరకు ప్రజల పక్షాన నిలిచిన తాను, ఇకపై మానవ హక్కుల వేదికగా బాధితుల రక్షణ కోసం మరింత ఉధృతంగా పనిచేస్తానన్నారు.నిరుపేదలు, మహిళలు, శ్రామికుల హక్కుల రక్షణకై ప్రత్యేక కార్యాచరణతో, జర్నలిస్టు మిత్రుల సహకారంతో సంస్థను ముందుకు తీసుకెళ్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో అంతోటి శ్రీనివాస్‌ను రాష్ట్ర, జిల్లా చైర్మన్లు శాలువాతో ఘనంగా సత్కరించి,నియామక పత్రాన్ని అందజేశారు.ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ప్రజా జ్యోతి పత్రిక విలేకరులు, జిల్లా వ్యాప్త బిహెచ్ఆర్సి ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# శతాబ్దం పూర్తి చేసుకున్న జీవన గ్రంథం రామిశెట్టి రోశయ్య

- **మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత**




**మధిర ప్రజా జ్యోతి** నిలకడ, నిబద్ధత, కుటుంబంపై మమకారం కలిగిన వ్యక్తి ఎప్పుడూ చిరంజీవిగానే జీవించి ఉంటాడని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం అన్నారు.మధిర మండలంలోని దెందుకూరు ఎస్.ఆర్. కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం రామిశెట్టి రోశయ్య గారి 100వ పుట్టిన రోజు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ అపురూప కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ, రోశయ్యగారు కేవలం వంద వసంతాలు పూర్తి చేసుకోవడమే కాదని, ఒక శతాబ్దపు చరిత్రను, ఎనిమిది దశాబ్దాల సామాజిక మార్పును చూసిన ఒక జీవన గ్రంథాన్ని మనం ఆవిష్కరించుకుంటున్నామని అభివర్ణించారు.1926లో జన్మించిన రోశయ్య గారికి స్వాతంత్ర్య పోరాటాన్ని, గాంధీజీ వంటి మహాత్ముల ఆశయాలను స్వయంగా చూసే అదృష్టం దక్కిందని,అప్పటి తరం అందించిన విలువలను పుణికిపుచ్చుకున్న ఆయన నేటి తరానికి ఆదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు.నిలకడ,నిబద్ధత,కుటుంబంపై మమకారం కలిగిన వ్యక్తి ఎప్పుడూ చిరంజీవేనని, అటువంటి పెద్దలు మన మధ్య ఉండటం మనందరి అదృష్టమని ఆమె ఉద్ఘాటించారు.రోశయ్య గారు ఇలాగే ఆయురారోగ్యాలతో, సంతోషంగా మన మధ్య ఉండాలని ఆ దేవుడిని ప్రార్థించారు. అంతకు ముందు రోశయ్య గారిని సామినేని సుజాత రామనాథం దంపతులు శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రోశయ్య గారి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలపై తప్పుడు ప్రచారం చెయ్యొద్దు

- **సమయానికే విద్యార్థినిలకు టిఫిన్ భోజనం పెట్టాం**
- **ముందస్తు అనుమతి లేకుండా వంటవాళ్లు ఒకసారిగా సెలవు**
- **కస్తూరుబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారిని ఇస్లావత్ సక్కుబాయి**

**బోనకల్, జులై 1 (ప్రజా జ్యోతి):**కేజీబీవీ పాఠశాల పై తప్పుడు ప్రచారం చేయొద్దని కేజీబీవి పాఠశాల ప్రత్యేక అధికారి ఇస్లావత్ సక్కుబాయి అన్నారు.ముందస్తు అనుమతి లేకుండా ఒక్కసారిగా నలుగురు వంట వాళ్లు వాట్సాప్ లో సెలవు పంపించారని, టిఫిన్ భోజనం కోసం విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని కొంత మంది ప్రచారానికి దిగారని, ఇది పచ్చి అబద్ధమని వాస్తవాలు తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని బోనకల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారిని ఇస్లావత్ సక్కుబాయి తెలిపారు. ఇస్లావత్ సక్కుబాయి, ఉపాధ్యాయులు తెలిపిన వివరాల ప్రకారం...కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో హెడ్ కుక్ లతో పాటు మరో ఇద్దరు మొత్తం నలుగురు ప్రతిరోజు వంట చేస్తున్నారని తెలిపారు. కేజీబీవీలో 300 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. అయితే మంగళవారం నలుగురు వంటవాళ్లు మధ్యాహ్నం వంట చేసి విద్యార్థులకు భోజనం పెట్టారని తెలిపారు. మధ్యాహ్న సమయంలో ఆ నలుగురు వంటవాళ్లు తన వద్దకు వచ్చి మాకు 300 మంది విద్యార్థులకు భోజనం టిఫిన్ చేయటం భారంగా ఉందని అందువల్ల తాము మానుకుంటామని చెప్పారని తెలిపారు. అయితే ముందుగా నలుగురు ఉన్నతాధికారులకు లెటర్ పెట్టాలని ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకునే వరకు మీరు వంట చేయాలని వాళ్లకు సూచించినట్లు ఎస్ ఓ తెలిపారు. పాఠశాల సమయం ముగిసిన తర్వాత ఎస్ ఓ వెళ్లిపోయారు. సాయంత్రం సమయంలో నలుగురు వంటవాళ్లు భోజనం వంట చేయకుండా వెళ్లిపోతుండగా ఉపాధ్యాయులు పిలిచి చెప్పాపెట్టకుండా ఒక్కసారిగా వెళ్ళిపోతే విద్యార్థులకు భోజనం ఎలా అంటూ నిలదీయడంతో మంగళవారం సాయంత్రం వంట చేసి వెళ్లిపోయారు. బుధవారం 6 గంటల కల రావలసిన వంటవాళ్లు రాకపోవడంతో ఎస్ఓతో పాటు ఉపాధ్యాయులు నలుగురికి ఫోన్లు చేసిన స్పందించలేదు. చివరకు ఇద్దరు స్పందించి తమకు ఆరోగ్యం బాగాలేదని చెప్పినట్లు తెలిపారు. మిగిలిన ఇద్దరూ స్పందించలేదని తెలిపారు.ఏదైనా సమస్య ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని వారికి సూచించినట్లు తెలిపారు. కానీ వాళ్లు ఆ విషయాలను పట్టించుకోకుండా సుమారు 10 గంటల సమయంలో వాట్సప్ లో నలుగురు సెలవులు పంపించారని తెలిపారు. వాళ్లు రాకపోవడంతో కేజీబీవీ సిబ్బంది ఉదయం 8:30 కల్లా టిఫిన్ చేసి విద్యార్థులకు వడ్డించినట్లు తెలిపారు. అదేవిధంగా ఉన్నతాధికారులకు కూడా తమ సమాచారం అందించామని, దీంతో చింతకాని కేజీబీవీ నుంచి హెడ్ వంట మనిషిని పంపించారని తెలిపారు. ఆమె వచ్చి మధ్యాహ్న వంట చేసిందని తెలిపారు. కేజీబీవీ సిబ్బంది ఆమెకు సహకరించారని తెలిపారు. ప్రతిరోజు లాగే మధ్యాహ్నం 12:30 కల్లా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టామని తెలిపారు. కొంతమంది భోజనానికి విద్యార్థులు అలమటించారని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారానికి దిగారని ఆమె ఖండించారు. వాస్తవాలు తెలుసుకోకుండా కేవలం తప్పుడు ప్రచారం కోసమే కొంతమంది ఇటువంటి దిగజారుడు ప్రచారానికి దిగారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ఖమ్మం నియోజకవర్గ ఇన్చార్జిగా కమర్తపు మురళి నియామకం

- **జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ(సర్ ) కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నియోజకవర్గంలో బూత్ లెవెల్ ఏజెంట్లతో ఎప్పటికప్పుడు ప్రత్యక్ష పర్యవేక్షణ గావించుటకు మాజీ సీనియర్ కార్పొరేటర్ కమర్తపు మురళి ని ఖమ్మం నియోజకవర్గ ఇంచార్జిగా నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పత్రికా ముఖంగా తెలిపారు.

# ఎస్సై ను కలిసిన నాయకులు



**నేలకొండపల్లి, జూలై 1 ప్రజా జ్యోతి :**నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన పి.శ్రీనివాసరెడ్డిని బుధవారం వివిధ పార్టీల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక పోలీస్టేషన్ లో ఆయన ను కలిసి ఘనంగా సన్మానించారు. ఎస్సై మాట్లా డారు...మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు. ఆయన ను కలిసిన వారిలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, బీజెపీ రాష్ట్ర నాయకులు చావా కిరణ్, బీఆర్ఎస్ నాయకులు వడ్లమూడి సంపత్, వడ్ల మూడి వీరబాబు, గుద్దేటి గాలయ్య పాల్గొన్నారు.

# మిరాకిల్ మైండ్ పాఠశాలలో డాక్టర్స్ డే వేడుకలు

- **పలువురు వైద్యులను అభినందించిన ప్రిన్సిపల్ రత్నాకర్**





**సత్తుపల్లి జూలై01 (ప్రజా జ్యోతి)** జాతీయ డాక్టర్స్ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని సిద్దారం రోడ్ లో గల మిరాకిల్ మైండ్ పాఠశాలలో డాక్టర్స్ డే ది నోత్సవ వేడుకలను పాఠశాల ప్రిన్సిపల్ రత్నాకర్ బుధవారం ఘనంగా ఏర్పా టు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, న్యూ స్టార్ చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్ సురేష్ రామాలను అతిథులుగా ఆహ్వానించి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మానవ జీవితాన్ని ఏర్పాటు చేసింది దేవుడు అయితే,వారి ప్రాణాలను సైతం కాపాడే వ్యక్తులు దేవుని రూపంలో ఉండే డాక్టర్లు అని అన్నారు. ఒక మనిషి ప్రాణం కాపాడటానికి ఎంతో రిస్క్ తీసుకుంటారని, చనిపోయే వారిని సైతం బ్రతికిస్తూ ఉంటారని,వారి సేవలు అమూల్యమైనవని కొనియాడారు. రోడ్డు ప్రమాదాలు,ఎమర్జెన్సీ కేసులను సైతం నిద్ర లేకుండా 24/7 డ్యూటీలు చేస్తూ, ప్రాణాలు కాపాడటం కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి అమూల్య సేవలు ఇంకా మంచిగా చేయాలని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, చిన్నారులు ఉన్నారు.స్థానిక సత్తుపల్లి మిరాకిల్ మైండ్ పాఠశాలలో నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద రాగమయ గార్లను,న్యూ స్టార్ హాస్పిటల్ డాక్టర్ సురేష్ రామాల గారిని విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు మిరాకిల్ మై ప్రిన్సిపల్ రత్నాకర్ గారు సన్మానించడం జరిగినది.

# గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధా విధిగా కొనసాగించాలి

- సిపిఎం నాయకులు దివ్వెల వీరయ్య మద్దాల ప్రభాకర్ రావు




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదల జీవనోపాధికి ఆధారమైన ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలను వెంటనే విరమించుకోవాలని, గ్రామీణ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న వి.బి.జి. రాంజీ బిల్లును తక్షణమే రద్దు చేయాలని రైతు, కార్మిక సంఘుల జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య,మద్దాల ప్రభాకరరావు డిమాండ్ చేశారు. బుదవారం దేశవ్యాప్త నిరసనలో భాగంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ,తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎర్రుపాలెం మండలం కేంద్రం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ హెల్జాబెత్ కి మెమోరండం ఇచ్చినారు వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కోట్లాది నిరుపేద కుటుంబాలకు ఉపాధి, ఆదాయ భరోసా కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని అమలు పరచడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పని దినాలను తగ్గించడం, నిధుల విడుదలలో జాప్యం, కూలీలకు వేతనాలు ఆలస్యంగా చెల్లించడం వంటి చర్యల వల్ల గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.అదే సమయంలో వి.బి.జి. రాంజీ బిల్లు అమల్లోకి వస్తే గ్రామీణ ఉపాధి వ్యవస్థ మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని, పేదలు, వ్యవసాయ కార్మికులు, చిన్నరైతుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. పేద ప్రజలు ఉపాధి పొందటాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తించాలన్నారు.కొత్త చట్టం ప్రకారం రాష్ట్రాలపై భారాలను పూర్తిగా తొలగించ్చి పాత పద్ధతి ప్రకారం కేంద్రం 90 శాతం రాష్ట్రం 10 శాతం ప్రకారం నిధులు కేటాయించాలన్నారు.మంది ప్రజాస్వామ్య దేశమని చట్టాలకు మతల పేర్లు జోడించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాల నాయకులు గామసు జోగయ్య, దూదిగం బసవయ్య, కన్నెబోయిన శ్రీనివాసరావు,నాగులవంచ వెంకట్రావయ్య, షేక్ లాల,కరీం,కుడెల్లి నాగేశ్వరావు, పొట్టేటి వెంకట నారాయణ రెడ్డి,నక్కా పుల్లారావు, సుందరావు, సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# జేపీసీ ఆధ్వర్యంలో హెడ్ ఆఫీస్ ధర్నా

- కేంద్ర ప్రభుత్వం నుండి వైఖరికి నిరసనగా ధర్నా



**సత్తుపల్లి జూలై01(ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా, కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు జేపీసీ నాయకులు ఐ.ఎన్.టి.యు.సి, సి.ఐ.టి.యు, హెచ్.ఎం.ఎస్ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం హెడ్ ఆఫీస్ ముందు మహా ధర్నా చేశారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ 12వ వేజ్ బోర్డు వెంటనే కమిటీని ఏర్పాటు చేసి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి వేజ్ బోర్డు అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని ఈ సందర్భంగా కార్మిక నాయకులు పేర్కొన్నారు. అనంతరం ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విమర్శిస్తున్నామని, కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్టియుసి ఎల్లప్పుడు కార్మికుల పక్షాన నిలబడుతుందని, అదేవిధంగా కార్మికులకు కొత్తగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను, లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు,బ్రాంచ్ కమిటీ నాయకులు నాగప్రకాష్,మురళీకృష్ణ, బాలాజీ,జాయింట్ సెక్రెటరీ జగదీష్ మారాటి, షడ్రక్ బాబు,సుదర్శన్,నజీర్, అమీర్,కనకయ్య, బాలకిషన్ ,ఫిట్ సెక్రటరీలు నగేష్,సీతారామరాజు, షణ్ముఖ చారి,ఐవి రెడ్డి, సందీప్, ఇక్బాల్, చంద్రశేఖర్,రవి,కొమరయ్య, శ్రీనివాస్, రఫీ, గణేష్, అశోక్ ,కోటి ,వేణునాథ్, రామకృష్ణ ,యశ్వంత్ రెడ్డి, మోహన్ ,డిఎల్ఆర్ ఇన్చార్జ్ సుభాని ,ఆర్గనైజింగ్ సెక్రటరీ నేతుల శ్రీనివాస్,కార్మికులు, సానుభూతి పరులు, నాయకులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులుగా ఖమ్మం జిల్లా వాసి కొదుమూరి జగన్నాథం నియామకం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులుగా ,కొదుమూరి జగన్నాథం నియమింపబడ్డారు.వీరు ఆర్యవైశ్యులకు సేవలందిస్తూ,పలు సేవా కార్యక్రమాలలో భాగస్వాములైన కొదుమూరి జగన్నాధమునకు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అమరవాది లక్ష్మీనారాయణ నియామక పత్రం అందజేశారు.కొదుమూరి జగన్నాథం మండల జిల్లా రాష్ట్ర సంఘాలలో అనేక ఉన్నతమైన పదవులు చేపట్టి విజయవంతంగా పదవులకు వన్నెతెచ్చిన వ్యక్తి పలు సేవా సంస్థలలో బాధ్యులుగా ఉండే, విద్య, వైద్య తదితర రంగాల ద్వారా బీద వైశ్యులకే కాక అనేక వర్గాలకు సేవలందించిన, మహోన్నత వ్యక్తి ఏ పదవి చేసిన ఆ పదవికి న్యాయం చేసి పెద్దల మనలను ప్రజల మనలను పొందిన దీశాలి.వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ లో అన్ని రంగాలలో ఉన్నతమైన పదవులు చేసి ఉన్నారు. పేద వైశ్య విద్యార్థులకు చదువుల నిమిత్తం తనకున్న సంబంధాలతో దాతల సహకారంతో, హైదరాబాదు లాంటి ప్రదేశాలలో ఉన్నత విద్యల నభ్యసించే విద్యార్థులకు ఆర్థిక సహాయ సహకారాలు అందించేందుకు బాసట గా నిలిచారు. నేడు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ చేపట్టే మహోన్నత కార్యక్రమాలు చేపట్టే దిశలో రాష్ట్ర అధ్యక్షులకు తన వంతు సహాయ సహకారాలు అందించి, వారు చేపట్టే కార్యక్రమాలను బాసటగా ఉంటానని సెలవు ఇచ్చారు.ఆర్యవైశ్య సంఘాలలోనే కాక రాజకీయాల్లో పదవులు చేసి, ముఖ్యమైన నాయకులతో స త్సంబంధాలు కలిగి ప్రజా జీవితంలో అందరి మన్నులు పొందిన వ్యక్తి ఈ సందర్భంగా కొదుమూరి జగన్నాథం మాట్లాడుతూ తనను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించిన, రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనారాయణ కి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆర్యవైశ్య సంఘాల్లో చేపట్టే ప్రతీ కార్యక్రమంలో భాగస్వామ్యమై రాష్ట్రంలో ఉప్పల్ బగయత్ భవన నిర్మాణం ,హైదరాబాదులో పాత కార్యాలయమును పునర్నించడం.తిరుపతిలో కేటాయించిన,స్థలంలో తెలంగాణ భవన్ నిర్మాణం లో తన వంతు భాగస్వామి నైతానని ఆర్యవైశ్యసంఘ సభ్యత నమోదులో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని,అత్యధిక సభ్యత్వం నమోదు చేస్తానని తెలిపారు.పదవి నియామకం పట్ల పలువురు హర్షం.రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపాటి ప్రసాద్,కార్యదర్శి కడవెండి శ్రీనివాస్, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీత చంద్రరావు, ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి,చీఫ్ ఆర్డినేటర్ చారుగుళ్ళ లక్ష్మీనరసింహమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వరరావు, ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్, ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ మాశెట్టి వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాయపూడి రవికుమార్,కోశాధికారి రాయపూడి జయ రాం,అదనపు ప్రధాన కార్యదర్శి యడమకంటి రామారావు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అసోసియేటెడ్ కార్యవర్గ సభ్యులు కొంకిమళ్ళ మృత్యుంజయరావు గుప్తా, విన్నమూరి సుబ్బారావు, వెంపటి జగదీష్, తేలుకుంట్ల ఓంకార్,తేలుకుంట్ల ధనుంజయ,బిజ్జాల విశ్వనాథం,వూటూరి లక్ష్మీ నరసింహారావు,కూర శ్రీనివాస్, బిజ్జాల విశ్వనాథం, కోడుమూరి మోహన్రావు, దాస శ్రీనివాసరావు, కాజా వెంకటేశ్వరరావు, కడవెండి విశ్వనాథం గుప్తా, కందిబండ బిక్షమయ్య, నూనె గోపాలరావు హర్షం వ్యక్తం చేసారు.

# ఉపాధ్యాయుల నిబద్ధతతోనే ప్రభుత్వ పాఠశాలలకు మెరుగైన ఫలితాలు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ఫలితాలలో ఖమ్మం జిల్లా ఆదర్శంగా నిలవాలి
- ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెరిగేందుకు ఎంఈఓలు నిరంతరం పర్యవేక్షించాలి
- ఎం.ఈ.ఓ.లు, ప్రధానోపాధ్యాయు లతో విద్యా శాఖ బలోపేతం, పురోగతి పై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తేనే విద్యార్థులకు మెరుగైన విద్య అందడంతో పాటు ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని, విద్యాశాఖలో ఖమ్మం జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యా ప్రమాణాల మెరుగుదల,విద్యార్థులు–ఉపాధ్యాయుల హాజరు,యూనిఫారాల పంపిణీ, యూడైస్ అప్డేట్ , ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని తరగతులతో పాటు ప్రీ–ప్రైమరీ తరగతుల్లో కూడా విద్యార్థుల నమోదు పెరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యాశాఖకు సంబంధించిన అన్ని సూచీల్లో ఖమ్మం జిల్లా ముందంజలో నిలిచేలా ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు.యూడైస్ వివరాలను పూర్తిస్థాయిలో నవీకరించడంతో పాటు ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదును ఖచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మండల విద్యాధికారులు తమ పరిధిలోని ప్రతి పాఠశాలను తరచూ సందర్శిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచేందుకు సమర్థవంతమైన తరగతి గది బోధనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.విద్యార్థులు స్వతంత్రంగా చదవడం,మాట్లాడడం,ఆలోచించడం, నేర్చుకున్న విషయాలను సృజనాత్మకంగా వ్యక్తీకరించేలా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి పాఠశాలలో వార్షిక విద్యా ప్రణాళిక, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, పాఠ్య ప్రణాళికలను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు.డిజిటల్ వనరులు,ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదుల్లో సమర్థవంతంగా వినియోగించాలని పేర్కొన్నారు.చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించి, ముఖ్యంగా పదో తరగతి ఫలితాలను మరింత మెరుగుపరిచేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉందని,అందరూ సంకల్పంతో పనిచేస్తే ఖమ్మం జిల్లా విద్యా రంగంలో అగ్రస్థానంలో నిలుస్తుందని కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు.అధికారులు,ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తూ ఈ విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ఇన్చార్జి డీఈఓ సదానందం, విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్.రామకృష్ణ,ఏఎంఓ పెసర ప్రభాకర్ రెడ్డి,సీఎంఓ ప్రవీణ్, మండల విద్యాధికారులు,ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం డాక్టర్ మట్టా



**సత్తుపల్లి జూలై01(ప్రజా జ్యోతి)** అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. బుధవారం 13వ వార్డు, 20వ వార్డు లో జరుగుతున్న అభివృద్ధి పనులను మట్టా, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, కాంగ్రెస్ పార్టీతోనే పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని, పనులు విషయంలో రాజీ పడకుండా, నాణ్యత పాటించాలని,త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని, ప్రజలకు మంచి సౌకర్యాలు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కొత్తూరు ఉపసర్పంచ్ గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా,వార్డు కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# తండ్రి రుణం తీర్చుకున్న కూతుర్లు

- తండ్రి మరణించడంతో పెద్ద కూతురు తలకొరివి, నలుగురు కూతుర్లు పాడెమోసిన ఘటన
- ఇలాంటి ఆడపిల్లలు పుట్టడం ఆ తండ్రి చేసుకున్న పుణ్యం
- ఆళ్లపాడు గ్రామంలో కన్నీరు తెప్పించే ఘటన



**బోనకల్, జులై 1(ప్రజా జ్యోతి):** తండ్రి రుణం తీర్చుకున్న కూతుర్ల సంఘటన బోనకల్ మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో తాళ్లూరి ప్రసాద్ (70) సంవత్సరాలు భార్య పార్వతి లకు 5 గురు కూతురులు పేద్ద కూతురు లాలమ్మ , రెండవ కూతురు నాగ , మూడవ కూతురు వేంకటలక్ష్మీ, నాల్గవ కూతురు అన్నపూర్ణ, ఐదవ కూతురు సైదమ్మ ఉన్నారు. అయితే తండ్రి తాళ్లూరి ప్రసాద్ చనిపోవడంతో కుమారులు లేక పేద్దకూతరు లాలమ్మ తండ్రికి తలకోరివి పెట్టగా నలుగురు కూతురు లు పాడేమొసి అంత్యక్రియలు చేసినారు. దీనితో కన్న తండ్రి రుణాన్ని కొడుకులు లేని లోటును కూతుర్లు తీర్చడం నలుగురు కూతుర్లు తండ్రి పాడే మోస్తున్న ఘటనను చూసి గ్రామస్తుల లో కన్నీరు పుట్టించాయి. నిరుపేద కుటుంబంలో జన్మించిన కూతురు లను తండ్రి ఎలాగో పేంచి పెద్ద చేశాడో వారి జివితంలో ఎలాంటి అరమరికలు లేకుండా తన జీవితం వారికే అంకితం చేశారు. అలాగే అయన అంత్య క్రియలు బుధవారం అంగరంగ వైభవంగా పాడేమొసి ఒకచరిత్ర సృష్టించి గ్రామములో ఒక అలజడి వాతావరణం సృష్టించాయి. ఆడపిల్లలు పుట్టడం తప్పు కాదు ఆడపిల్లలంటే ఇలాగ ఉండాలి అనేది గ్రామములో ప్రజల్లో ఒక మంచి వాతావరణాన్ని కనబరిచాయి. ఆడపిల్లల జీవితం ఎలా ఉండాలి అనేది గ్రామ ప్రజల్లో కన్నీళ్లు తెప్పించాయి. ఇలాంటి ఆడపిల్లలు పుట్టడం ఆ తండ్రి చేసుకున్న పుణ్యం అంటూ ఆళ్లపాడు గ్రామస్తులు కన్నీరు పెట్టుకున్నారు. మరణించిన తాళ్లూరి ప్రసాద్ కు ఆళ్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ లు పారా లక్ష్మీనారాయణ, మర్రి తిరుపతిరావు, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బండి నాగేశ్వరరావు, పుల్లయ్య, బుంగ ఆంజనేయులు, షేక్ ఉద్దండు సాహెబ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవస్థానంకు ఆర్థిక సహాయం, అందించిన గోవర్ధన్ రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానముకు ధ్వజస్తంభ ప్రతిష్ట మరియు మహా కుంభాభిషేక స్వర్ణోత్సవములకు వెంకటాపురం సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులుvబొగ్గుల గోవర్ధన్ రెడ్డి 100116/-- రూపాయలను విరాళముగా వారి తరపున ఎర్రుపాలెం మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి,జమలాపురం సర్పంచ్ తుళ్లూరు నిర్మలా కుమారి కోటేశ్వరావు జమలాపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తలపు రెడ్డి వెంకటరామిరెడ్డి వేముల వెంకటేశ్వరరావు బూస్పల్లి కృష్ణారెడ్డి నన్నపనేని రామారావు రమేష్ ప్రసాద్ కుమారి పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై నుండి కింద పడి ఇరువురికి గాయాలు



**బోనకల్, జులై 1(ప్రజా జ్యోతి):** ద్విచక్ర వాహనం పైనుండి ప్రమాదవశాత్తు క్రిందపడి వాహనదారులకు గాయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బోనకల్ మండల పరిధిలోనీ బోనకల్ – మధిర క్రాస్ రోడ్ సమీపంలో వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన రావూరి కృష్ణమూర్తి (65), ఇరుపార్శ్యపు వెంకటేశ్వర్లు (76) , ఇరువురు జానకిపురం గ్రామంలో వివాహ కార్యక్రమానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో బోనకల్ – మధిర క్రాస్ రోడ్ సమీపంలో ప్రమాదవశాత్తు కిందపడి గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 సమాచారం అందించారు. 108 సిబ్బంది కోట భానుసహన్, ఎం ఎం చక్రవర్తి అక్కడికి చేరుకొని బాధితులకు ప్రధమ చికిత్స అందించి మెరుగైన వైద్య సేవల నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## చిత్తలూరి మాష్టారికి ఘన వీడ్కోలు

- పసుమర్తి చందర్రావు శుభాకాంక్షలు
- 42 ఏళ్ల సేవలకు ప్రశంసలు



**కల్లూరు, జూలై 01 :** ప్రజా జ్యోతి కల్లూరు మండలం పేరువంచ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా 42 సంవత్సరాలకు పైగా విశిష్ట సేవలందించిన చిత్తలూరి సోమేశ్వరరావు పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, బంధుమిత్రులు, పలువురు ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొని సోమేశ్వరరావును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పసుమర్తి చందర్రావు మాట్లాడుతూ, సోమేశ్వరరావు మాస్టారు తన సుదీర్ఘ ఉపాధ్యాయ జీవితంలో వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, ఉన్నత స్థాయికి ఎదగడానికి మార్గదర్శకులుగా నిలిచారని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తికి ఆయన చేసిన సేవలు ఆదర్శమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం సోమేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఆనందమయ జీవితం గడపాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇద్దరు సైబర్ నేరస్తులను అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 94 లక్షల రూపాయలు మోసం చేసిన కేసులో ఇద్దరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు కేరళ లో ని త్రివేండ్రం సిటీ లో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ గారు తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన ఉద్యోగికి వాట్సాప్ లో పరిచయం అయి ఆన్లైన్ లో డోలాట్ కాపిటల్ ఇన్వెస్ట్మెంట్ క్లబ్ కంపెనీ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్,ట్రేడింగ్ లింకుల,అప్లికేషన్ ద్వారా సుమారు 94 లక్షల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో గాను“ 13 లక్షలు రూపాయిలు అక్కౌంట్ కి వెళ్ళిన అక్కౌంట్ హోల్డర్స్ అయిన ఆశీనా , వయస్సు 35 సం: లు ,నిసముద్దీన్ , వయస్సు 42 సం: లు లను , కేరళ లో ని త్రివేండ్రం సిటీ లో అరెస్టు చేసి ఖమ్మం కి ట్రాన్సిట్ వారెంట్ ద్వారా తీసుకొచ్చి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపా రు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ,సి హెచ్ ఆర్ వి ఫణిందర్ ని,ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి కుమార్ , ఎస్సైలు రంజిత్ కుమార్ , విజయ్ కుమార్ ,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు ,కానిస్టేబుల్స్ వెంకట కృష్ణ రావు ,నాగేంద్ర ,కృష్ణ ప్రసాద్,స్వప్న, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి .పి సునీల్ దత్, ఐపీఎస్ అభినందించారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

- వేంసూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు కౌన్సిలింగ్

**వేంసూర్ జూలై 1 ప్రజా జ్యోతి** మీకు లోన్ కావాలా అయితే దయచేసి ఓటిపి నెం బ ర్ చెప్పండి కారు కొనాలా మీకు ఓటిపి వస్తుంది చెప్పండి అంటూ సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసి వారి దగ్గర ఉన్న డబ్బును ఖాళీ చేస్తున్నారు ఈ విధంగా చాలామంది ప్రజలు మోసపోతున్నారు చాలామంది తెలియక ఓటీపీ నెంబర్లు చెప్పుకుం టూ తమ ఖాతాలో డబ్బును కోల్పోతున్నారు అయితే చాలా గొప్పగా బుధవారం వేంసూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కానిస్టేబుల్తో కలిసి ఏ ఎస్ఐ వారి టీం సభ్యులతో జనాన్ని జనాన్ని చైతన్య పరుస్తున్నారు వారికి ఒక్కొక్కరిగా కౌన్సిలింగ్ ఇస్తూ సైబర్ నేరాలకు గురికావద్దు. మీరు చైతన్యంగా ఉండండి ఎవరు అడిగినా ఓటీపీ నెంబర్ చెప్పవద్దు పోలీసులు అంటూ భయపెడుతుంటారు ఓటీపీ నెంబర్నుఅడుగుతున్నారు అలాగే మేము ప్రభుత్వ అధికారులు అంటూ ప్రజలను మోసపుచ్చుతున్నారు కా బట్టి ప్రతి ఒక్కరు కూడా చాలా జాగ్రత్తగా ఉండాలి సైబర్ నేరాలకు గురికావద్దు అని ఎస్సై కవిత అధ్యర్యంలో మర్లపాడు రింగ్ సెంటర్ వద్ద నిర్వహించారు.




## విబిజీ రాంజీ బిల్లును రద్దు చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు వినతి పత్రం అందజేసిన నాయకులు

**బోనకల్, జూలై 1(ప్రజా జ్యోతి ):** వి బి జి రాంజీ బిల్లును రద్దు చేయాలని బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం , ప్రజా సంఘాల రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో మండల పరిధిలోని ముష్టికుంట, చొప్పకట్లపాలెం, పెద్ద బీరవల్లి గ్రామపంచాయతీ కార్యదర్శులకు, గ్రామ సర్పంచులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దబీరవల్లి సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ అధ్యక్ష కార్యదర్శులు కర్లకుంట ముత్తయ్య, మిరియాల. వెంకటకృష్ణ, ముష్టికుంట్ల గ్రామ అధ్యక్ష కార్యదర్శులు గొప్ప వీరబాబు, కొమ్మినేని సీతారాములు, 11వ వార్డు మెంబర్ నాగమల్లిక వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు బంధం రాజ్యం, డివిజన్ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, చొప్పకట్లపాలెం గ్రామ ఉప సర్పంచ్ పల్లా కొండల రావు, మాజీ సర్పంచ్ బూసిపోగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా బోడా వీరు నాయక్ ఎన్నిక





**పాలేరు ఆర్.సీ జూలై01 ప్రజా జ్యోతి** పాలేరు నియోజకవర్గం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మండల సర్పంచ్‌ల సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షుడిగా: బోడా వీరు నాయక్ ఉపాధ్యక్షుడిగా: కొండా కృష్ణవేణి, వడిత్య వెంకటేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి: మల్లెల స్వాతి,కోశాధికారి: లోడిగా నీలకంఠఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బోడా వీరు నాయక్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కి, మండల పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి కిహృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ బానోత్ శ్రీను నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో వెళ్లి మృత్యువాత

- **ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ పంచాయతీ కార్మికుడు పుల్లయ్య మృతి**



**కల్లూరు, జూలై 01: ప్రజా జ్యోతి** కల్లూరు మండల పరిధిలోని మర్ల పాడు గ్రామానికి చెందిన పంచాయతీ కార్మికుడు చాదిరాసుపల్లి పుల్లయ్య (45) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందా డు. ఈ ఘటన మర్లపాడు గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. సమాచారం మేరకు, ఖమ్మం లో నిర్వహించాల్సిన ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లకు సహకరించేందుకు అధికారుల ఆదేశాల మేరకు కల్లూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన పంచాయతీ కార్మికులు ఖమ్మానికి వెళ్లారు. అయితే సభ వాయిదా పడటంతో వారు తిరుగు ప్రయాణం ప్రారంభించారు. ఆదివారం రాత్రి మర్లపాడు సమీప రహదారిపై ప్రయాణిస్తున్న సమయంలో ఒక్కసారిగా గేదె అడ్డుగా రావడంతో పుల్లయ్య ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడగా, స్థానికులు వెంటనే ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే పరిస్థితి విషమించడంతో బుధవారం చికిత్స పొందుతూ ఆయన కన్నుమూశారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పుల్లయ్య మృతి వార్త తెలిసిన వెంటనే మర్లపాడు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్మికులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# సిరుల పంట మామిడి మొక్కల పెంపకం

- **ప్రత్యామ్నాయ పంటగా రైతులకు ఆర్థిక మేలు.**
- **మండలంలో లంబాడీ బిడ్డల సిరుల వ్యాపారం.**
- **ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలి..**





**పాలేరు ఆర్.సి జూలై 01ప్రజా జ్యోతి** సంప్రదాయ వ్యవసాయానికి అలవాటు పడిన రైతులు వరి ,పత్తి , మిర్చి పంట సాగువైపే మొగ్గుచూస్తున్నారు. దీంతో వాతావరణ పరిస్థితులు ,నాణ్యమైన విత్తనాలు దొరక్కా చివరికి పంట చేతికొచ్చిన పెట్టుబడి కూడా వెనక్కి రాకా అప్పుల ఊబిలోకి వెళ్తున్నారు.. కూసుమంచి మండలంలో గిరిజనులు మామిడి మొక్కల పెంపకం వ్యాపారంగా మార్చుకున్నారు.. మంచి ఫలితాలు సాధిస్తూ లాభాలు కూడా ఆర్జిస్తున్నారు. కూసుమంచి మండలం లోక్యా తండ గ్రామానికి చెందిన తేజావత్ శ్రీను గత ఎన్నో సంవత్సరాలుగా మామిడి మొక్కల పెంపకం మొదలు పెట్టీ మంచి ఫలితాలు సాధిస్తున్నారు.గతంలో అందరి రైతుల లాగే వరి,పత్తి, మిర్చి వంటి పంటలు సాగు చేసిన మామిడి మొక్కల పెంపకం గురించి తెలుసుకుని ఇప్పుడు మామిడి మొక్కల పెంపకం వ్యాపారంగా మార్చుకున్నాడు. తనకున్న ఒక ఎకరం భూమిలో మామిడి మొక్కలను పెంచుతున్నాడు. ఎకరం భూమిలో దాదాపు 2 లక్షల మామిడి మొక్కలకు ఇటీవల అంటూ కడుతున్నారు.. ప్రతి ఏడాది జూన్ నుండి అక్టోబర్ మాసం వరకు ఈ మొక్కల పెంపకానికి అనువుగా ఉంటుందని రైతు తేజావత్ శ్రీను తెలిపాడు.

**మామిడి మొక్కల పెంపకం విధానం.**

ఈ మామిడి మొక్కల పెంపకంలో తొలి ప్రాధాన్యత మామిడి పిక్కను ఎంచుకోవడం. ఈ మామిడి పిక్కలను మహబూబ్ నగర్ జిల్లా నుండి తీసుకొచ్చాకా మూడు రోజుల పాటు నీటితో తడుపుతూ నానబెట్టాలి. ఆ తర్వాత ఆ పిక్కలను బాగా శుభ్రం చేసి ఉదయం ,సాయంత్రం వేళలో నీరు పెడుతూ ఉండాలి. పిలకలు వచ్చిన పిక్కలను ఒక బ్యాగ్ లో మంచి సారవంతమైన మట్టితో నింపి ఉంచుతారు. ఈ దశలో 3 నుండి మూడున్నర నెలల్లో మొక్క మూడు నుండి నాలుగు అడుగుల ఎత్తుకు ఎదగగానే అంటూ కట్టడం మొదలు పెడతారు. ఇక్కడ రైతుకు ఒక్క మొక్కను పెంచడం కోసం 15 రూపాయల వరకు ఖర్చు వస్తుంది. పెరిగిన మొక్కలను 28 రూపాయల వరకు విక్రయించే అవకాశం ఉందని తెలిపారు. ఈ మామిడి మొక్కలను కేరళ ,తమిళనాడు ,ఆంధ్రప్రదేశ్ ,మహారాష్ట్ర , తెలంగాణ రాష్ట్రాలకు ఎగుమతి చేస్తారు.. ఒక్క లారికి 20 వేల మొక్కలను లోడ్ చేసి పంపుతారు.

**కష్టంతో పాటు లాభం.**

ఈ మొక్కల పెంపకంలో కష్టంతో పాటు మంచి లాభాలు వస్తాయని రైతు తేజావత్ శ్రీను తెలిపాడు.. 25ఏళ్ళుగా మామిడి మొక్కల పెంపకం చేస్తున్నట్లు తెలిపారు. ఆర్థికంగా బలంగా నిలబడడానికి మామిడి మొక్కల పెంపకం వ్యాపారంగా మార్చుకున్నారు. ప్రభుత్వాలు కూడా తమను ప్రోత్సహిస్తూ సబ్సిడీలు అందిస్తే మరిన్ని విజయాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అలాగే మార్కెట్ చేయడానికి అవకాశాలు సృష్టించాలని కోరుతున్నారు.

## మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరికి ప్రత్యేక కృతజ్ఞతలు

- **ఇల్లూరు సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి**



**మధిర ప్రజా జ్యోతి** ఇల్లూరు గ్రామంలో మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి ఎంపీ ఆర్ఎస్ నిధుల ద్వారా ఇల్లూరు గ్రామ కబ్రిస్తాన్ అభివృద్ధికి రూ.4 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో కబ్రిస్తాన్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి పీఏ కందుల పుల్లయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి మాట్లాడుతూ, ఇల్లూరు గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి కి గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఆమె చేస్తున్న సేవలను ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటామని పేర్కొన్నారు. అలాగే ఈ నిధుల మంజూరుకు సహకరించిన జవ్వాజి ఆనందరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముస్లిం పెద్దలు కూడా కబ్రిస్తాన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు బొగ్గవరపు వెంకటేశ్వరరావు, కర్లపూడి అప్పారావు, మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం, జిల్లేపల్లి ప్రసాద్, సత్యనారాయణ రెడ్డి, గ్రామ పెద్దలు దుగ్గినేని వెంకటరామయ్య, పత్తేపురపు సత్యనారాయణ, ఉప సర్పంచ్ కోట వీరయ్య, వార్డ్ సభ్యులు, ముస్లిం పెద్దలు, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెద్ద హుస్సేన్ మృతదేహానికి నివాళులర్పించిన కూరపాటి కిషోర్



**చింతకాని జులై 01ప్రజాజ్యోతి :**మండలంలోని ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన షేక్ పెద్ద హుస్సేన్ (65) అనారోగ్యంతో బుధవారం ఉదయం మృతిచెందారు. విషయం తెలుసుకున్న చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ మృతుడి పార్థివదేహాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు సొంటి వీరభద్రరావు, షేక్,లాలు, షేక్ . సిద్దయ్య, షేక్. ఖాదర్, షేక్ ఖాసీం ,షేక్ చిన్నబ్బాయి,గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధత కలిగిన వ్యక్తులు ఎప్పుడూ చిరంజీవులే : సర్పంచ్ గంటా తిరుపతమ్మ



**మధిర ప్రజా జ్యోతి** స్థానిక ఎస్సార్ కన్వెన్షన్ లో జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమంలో మోలుగుమాడు సర్పంచ్ గంటా తిరుపతమ్మ బుధవారం శతవ వసంతంలోకి అడుగుపెట్టిన రామిశెట్టి రోశయ్యనిమర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని వారి జీవితం యువతకు ఆదర్శప్రాయమని కొనియాడుతూ, భగవంతుని ఆశీస్సులతో మరెన్నో సంవత్సరాలు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోలుగుమాడు మాజీ సర్పంచ్ గంటా శ్రీనివాసరావు ఉపసర్పంచ్ మైలవరపు సత్యనారాయణ సీనియర్ నాయకులు శ్రీనివాసరావు వెంకటేశ్వరరావు మణికంఠ శబరీష్ పాల్గొన్నారు